# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

## పార్ట్ - ఎ & బి

**తరగతి : 6** (మార్కులు : 80) **సమయం : 2.45 గం॥**

---

**మార్కులు : 60** పార్ట్ - ఎ

విద్యార్థులకు సూచనలు :-

1. విభాగం ఎ, బి రెండూ ఒకేసారి ఇవ్వబడతాయి. విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2. విద్యార్థి విభాగం - ఎకి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో వ్రాయాలి.
3. విభాగం - బికి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

**I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)**

కింది పద్యాలలో ఒక దానిని పాదభంగము లేకుండా పూరించి భావం రాయండి. **1×8= 8**

1) తనువున ............... వెడలునె యధిపా!

(లేదా)

అంతరంగమందు .............. వినుర వేమ !

ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

చిన్నారీ ! నువ్వూ, రాధా దారి పక్క పడిఉన్న మునలాయనకు చేసిన సాయం నిజంగా మానవసేవ. సమాజసేవ చెయ్యాలని మీ కనిపించడమే మీకు సామాజికస్పృహ ఉందనడానికి నిదర్శనం. అందుకు నిన్నూ, రాధనీ, నేను కూడా మెచ్చుకుంటున్నాను. విద్యార్థుల మొదటి కర్తవ్యం శ్రద్ధగా చదువుకోడమే ! అందులో సందేహం లేదు. కాని చదువుతోపాటు సాటి మనుషులకు చేయదగినంత సేవ చేయడం కూడా ముఖ్యమే !ఉపన్యాసాలు ఇస్తే చాలదు. మహా కవి గురజాడ చెప్పినట్లు, పూనుకొని జనులకు ఏదైనా ఒక మేలు చేసి చూపాలి.

ప్రశ్నలు :-

2) విద్యార్థుల మొదటి కర్తవ్యం ఏమిటి ?

3) సామాజిక స్పృహ అంటే ఏమిటి ?

[ Turn Over...

www.tlm4all.com

4) గురజాడ గారు ఏమి చెప్పినారు ?

5) పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

ఒకసారి గురు గోవింద సింగు నదీ తీరంలో ధ్యానం చేసుకుంటున్నాడు. ఒక శిష్యుడు రెండు రత్నకంకణాలు తెచ్చి ఆయనకు కానుకగా సమర్పించాడు. గురుగోవింద సింగు ఒక కంకణం తీసుకొని, అటు యిటు త్రిప్పుతూ, నదిలోకి విసిరివేశాడు. శిష్యుడు వచ్చి చూస్తే ఒకే కంకణంఉంది. "గురూజీ! ఇంకొకటి ఏమయింది ? అని అడిగాడు. గురువు "ఇక్కడకు పోయింది" అని రెండవ కంకణాన్ని కూడా నీటిలోకి విసిరి వేశాడు. భారతీయ సంస్కృతి త్యాగమయ సంస్కృతి. భోగమయము కాదు. త్యాగమయ జీవనాన్నే మన దేశంలో సర్వశ్రేష్ఠమయిన జీవనమని భావిస్తాం.

ప్రశ్నలు :-

6) ధ్యానం చేస్తున్నది ఎవరు ?

7) రత్న కంకణాలు ఎవరు ఎవరికి ఇచ్చారు ?

8) భారతీయ సంస్కృతి ఎటువంటిది?

9) పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి ?

ఈ క్రింది పరిచిత గేయాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

తీర్చినట్టి బకాయి
తెచ్చిపెట్టును హాయి
అప్పుమెడలో రాయి
ఓ కూనలమ్మ !
కూరుచుండిన కొమ్మ
కొట్టుకొను వాజమ్మ
హితము వినడు కదమ్మ
ఓ కూనలమ్మ !

ప్రశ్నలు :-

10) మనిషికి హాయి ఎప్పుడు కలుగుతుంది?

11) మూర్ఖుడు ఏమి వినడు?



13/13

www.tlm4all.com

1

12) కూరుచుండిన కొమ్మను నరుక్కునే వాడిని ఏమంటారు?

13) గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x 1 = 4

తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోక నుండు వృశ్చికమునకున్
దల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ !

ప్రశ్నలు :-

14) దేనికి విషం తోకలో ఉంటుంది ?

15) శరీరమంతా విషం ఎవరికి ఉంటుంది?

16) పై పద్యం చదివి నీవు ఏమి గ్రహించావు?

17) పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)

క్రింది లఘు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 x 2 = 4

18) "స్నేహ బంధం" పాఠంలోని ఏ యే జంతువుల మధ్య స్నేహం ఉందో వివరించండి.

19) "స్వాతంత్ర్యపు జెండా" గేయం రచించిన కవి గురించి మీకు తెలిసిన విషయాలు వ్రాయండి.

ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఒక్కొక్క దానికి జవాబు రాయండి. 4 x 8 = 32

20) "మ్రోగిన గంటలు" గేయం ద్వారా మీరేమి గ్రహించారు, ఈ గేయంపై మీ అభిప్రాయం ఏమిటి ?

(లేదా)

ఆశలు ఉండడం మానవులకు సహజం, ఐతే అదుపు తప్పిన ఆశల వల్ల అశాంతి కలుగుతుంది. ఎందుకు ? వివరించండి.

[ Turn Over...

www.tlm4all.com

21) లింగమ్మ లాగే మీరు కూడా మీరు చేసిన మంచి పనిని గురించి వివరించండి.

(లేదా)

"ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ప్రత్యేక సామర్థ్యాలుఉంటాయి" దీనిని సమర్థిస్తూ పది వాక్యాలు వ్రాయండి.

22) "ఎత్తుకు పైఎత్తు" కథను మీ సొంత మాటల్లో రాయండి.

(లేదా)

మీకిష్టమైన పండుగ లేదా జాతర (తిరునాళ్ళు) ను గురించి వ్రాయండి.

23) కూనలమ్మ పదాలకు అనుగుణంగా 'చెడ్డవాడి స్నేహం గుండెలో గుచ్చుకున్న ఈటె వంటిది' లాంటి మంచి వాక్యాలు లేదా సూక్తులు నాలుగు రాయండి?

(లేదా)

మీ పాఠశాలల జరుపుకున్న బాలలదినోత్సవ వేడుకల గురించి మిత్రునికి లేఖ రాయండి.

www.tlm4all.com

Regd. No. : 

# 1-A

Marks : 

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

## పార్ట్ - బి

(మార్కులు : 20)

తరగతి : 6వ

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :-

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు గుర్తించండి.
2. విభాగం - బికి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంనందే రాసి విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

III. <u>భాషాంశాలు :</u>

20 x 1 = 20

ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు తగిన జవాబు గుర్తించండి.

24. <u>అవనిపై</u> మొక్కలు పెంచితే వర్షాలు కురుస్తాయి. (అర్థం గుర్తించండి) ( )

ఎ) ఆకాశం బి) భూమి సి) తోట డి) ఇల్లు

25. గొంతులో <u>శల్యం</u> అడ్డుపడింది. అర్థం గుర్తించండి. ( )

ఎ) అడ్డు బి) ముద్ద సి) రాయి డి) ఎముక

26. పేదలకు <u>కష్టాల</u> వెంట ______ వస్తాయి. (వ్యతిరేక పదం గుర్తించండి) ( )

ఎ) ఇష్టాలు బి) ఆనందం సి) సుఖాలు డి) దుఃఖం

27. చదువు వల్ల ప్రతి ఒక్కరికి <u>మంచి</u> జరుగుతుంది. కాని ______ జరగదు. (వ్యతిరేకపదాన్ని గుర్తించండి) ( )

ఎ) చెడు బి) మేలు సి) దుఃఖం డి) విచారం

[ Turn Over...

www.tlm4all.com

28. పిల్లలు బడికి వెళ్ళారు. (పర్యాయపదాలు గుర్తించండి) ( )

ఎ) పాఠశాల, విద్యాలయం బి) గుడి, బడి

సి) సత్రం, సంత డి) పాఠశాల, పాకశాల

29. అవ్వనోట్లో చల్లని నీళ్ళు పోశారు. (పర్యాయ పదాలు గుర్తించండి) ( )

ఎ) పాలు, క్షీరం బి) వర్షం, వాన

సి) నీరు, జలము డి) నవనీతం, వెన్న

30. ఆకాశంలో పక్షి ఎగురుతుంది. (వికృతి పదం గుర్తించండి) ( )

ఎ) పచ్చి బి) పచ్చ సి) పకిటి డి) పక్కి

31. మనిషి ఆశా జీవి. (ప్రకృతి పదం గుర్తించండి) ( )

ఎ) మనుజుడు బి) నిరాశ సి) మనస్సు డి) ఆస

32. ఏది చేసినా మంచి కోసమే చేయాలి. (భాషాభాగం గుర్తించండి) ( )

ఎ) నామవాచకం బి) క్రియ సి) విశేషణం డి) సర్వనామం

33. ముక్కు సహాయంతో పలికే వర్ణాలను గుర్తించండి. ( )

ఎ) య, ర, ల, వ బి) ఙ, ఞ, ణ, న, మ

సి) క, చ, ట, త, ప డి) గ, జ, డ, ద, బ

34. గ, జ, డ, ద, బ వర్ణాలను ఏమంటారో గుర్తించండి. ( )

ఎ) ఊష్మాలు బి) అనునాసికాలు

సి) అంతస్థాలు డి) సరళములు

35. గాంధీగారిని మహాత్ముడు అంటారు. (పదాన్ని విడదీయండి) ( )

ఎ) మహ + తుముడు బి) మహా + త్ముడు

సి) మహా + ఆత్ముడు డి) మహాత్మ + డు

www.tlm4all.com

36. దేవులపల్లి కవీశ్వరుడు. (సంధి పేరు గుర్తించండి) ( )

ఎ) ఇత్వ సంధి బి) గుణ సంధి

సి)ఊత్వ సంధి డి) సవర్ణ దీర్ఘ సంధి

37. సమర్థవంతమైన పదాలు కలిసి, ఒకే పదంగా ఏర్పడటాన్ని ఏమంటారు? ( )

ఎ) సమాసం బి) పాట సి) అలంకారం డి) సంయుక్త వాక్యం

38. విద్య వలన విజ్ఞానం వస్తుంది.(ఏ విభక్తిప్రత్యయమో గుర్తించండి) ( )

ఎ) ద్వితీయ బి) ప్రథమ సి) తృతీయ డి) పంచమి

39. కొఱకు, కై. (ఏ విభక్తి ప్రత్యయాలో గుర్తించండి) ( )

ఎ) తృతీయ బి) చతుర్థి సి) ద్వితీయ డి) సప్తమి

40. పాఠశాలకు సమయానికి వెళ్ళాలి. (గీతగీసినది ఏ విభక్తి ప్రత్యయమో గుర్తించాలి)( )

ఎ) ప్రథమా బి) తృతీయ సి) చతుర్థీ డి) షష్ఠీ

41. రవి నటుడు, గాయకుడు. (ఏ వాక్యమో గుర్తించండి) ( )

ఎ) సంయుక్త వాక్యం బి) సామాన్య వాక్యం

సి) సంశ్లిష్ట వాక్యం డి) ఏదీకాదు

సొంత వాక్యాలలో రాయండి.

42. చటుక్కున :- ________________________________

________________________________________

43. నిరుపేదలు :- ________________________________

________________________________________

www.tlm4all.com